




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 04 డిసెంబర్ 2025


### జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా

## పోలీసు సిబ్బంది పనిచేయాలి



-ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బందీ ప్రణాళికతో పోలీసు విధులు

-ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో

2లో



### నామినేషన్ స్వీకరణ కేంద్రాలను

## సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్





2లో

## ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురిని బలి తీసుకున్నా ప్రయాణం.

-శోకసముద్రంలో మునిగిన మూడు గ్రామాలు





2లో

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామం వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం గ్రామాలను శోకసంద్రంలో ముంచేసింది. వి ఎం బంజర వైపు నుండి సత్తుపల్లి కి అతివేగంగా వస్తున్న కారు కిష్టారం వద్ద జాతీయ రహదారి

### సింగరేణి మండలంలో

## మొదలైన నామినేషన్ల పర్వం..

-అధికారులకు సూచనలు జరుహా...

-జిలా అధికారిని దీక్ష రైన



2లో



### సీఎం జిల్లా పర్యటనలు

2లో

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనే

-యదేచ్ఛగా ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడి, - ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



### ఎంపీడీవో కార్యాలయాల వద్ద

## ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2లో

## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది య్నొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కిసాన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్జ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు,రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు.

అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను నియత్రించాలని ఆదేశించారు. కార్య క్రమంలో అడిషనల్ డీసీపీ లా -అర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐలు రాజు, మురళి, రూరల్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## సీఎం జిల్లా పర్యటనలు ఎన్నికల కోడ్ ఉల్లంఘనే

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇరవై నాలుగు నెలల పాలన పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న జిల్లా పర్యటనలు, ప్రస్తుతం అమల్లో ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళిని నిస్సిగ్గుగా ఉల్లం ఘించడమేనని, ఇది స్థానిక సంస్థల ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడ మేనని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్రంగా విమర్శించారు.ఖమ్మం తెలం గాణ భవన్లో బుధవారంఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి, జిల్లా కేంద్రాలలో బహిరంగ సభలు నిర్వహించి, తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరడం ఒక దుష్ట సంప్రదాయానికి తెర లేపడమేనని తాతా మధుసూదన్ మండిపడ్డారు. ముమ్మాటికి ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఆయన స్పష్టం చేశారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ శంకుస్థాపన వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార వేదికగా మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. మన్మోహన్ సింగ్ లాంటి ప్రముఖ ఆర్థికవేత్తకు చేసిన అవమానంగా ఈ చర్యను పరిగణించాలన్నారు. ఆ వేదికపై మన్మోహన్ సింగ్ గారి సేవలను కనీసం ప్రస్తావించకపోవడం కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వపు అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమని గొప్పలు చెప్పిన మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమానికి సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి హాజరైనప్పటికీ ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో సభా ప్రాంగణం వేలవేల పోయిందని దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ మంత్రులు ముక్కుపచ్చలారని విద్యార్థులను తీసుకొచ్చి సభను నిర్వహించారని విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటనల కోసం ఖర్చు చేస్తున్న సొమ్ము, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇరవై నాలుగు నెలల కాలంలో జిల్లాకు కేటాయించిన అభివృద్ధి నిధుల కంటే ఎక్కువగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఈ జిల్లాకు కేటాయించిన నిధులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రైతు వీరన్న ఆత్మహత్యను ఉటంకిస్తూ, ఇది ప్రభుత్వ విధానాల వైఫల్యం వల్ల జరిగిన ప్రభుత్వ హత్యగా భావించవలసి ఉంటుందన్నారు. రుణమాఫీ హామీని అమలు చేయడంలో విఫలమైన మంత్రులు తక్షణమే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మీడియా సాక్షిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పత్తికి కేంద్రం ద్వారా సీసీఐ ప్రకటించిన క్వింటా రూ. 8,110గా కనీస మద్దతు ధర చెల్లించాల్సి ఉండగా, బహిరంగ మార్కెట్లో క్వింటా రూ. 6,000 కూడా దక్కకపోవడంపై జిల్లా మంత్రుల నియంత్రణ లేకపోవడం దారుణమని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలన్నీ గాలికి వదిలారని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గుర్తు చేశారు. ప్రధానంగా లక్ష తులాల బంగారం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు, వృద్ధులకు రూ. 4000 పింఛను, వికలాంగులకు రూపాయల 6000, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం, ప్రజలను మోసం చేసినందుకు జరుపుకుంటున్న ఉత్సవాలుగా బీఆర్ఎస్ పార్టీ భావిస్తోందని తాతా మధుసూదన్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి బహిరంగంగా ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తున్నా, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (%ఊజుజు%) కఠిన చర్యలు తీసుకోకుండా నిద్రమత్తులో ఉండటం రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి, భద్రాచలంలో నామినేషన్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల తీరుపై ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లో 42% బీసీ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఖమ్మం జిల్లాలో కేవలం 9% రిజర్వేషన్లు మాత్రమే కల్పించి బీసీల రాజకీయ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు. ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న, అత్యధిక బీసీ జనాభా గల తిరుమలాయపాలెం, రఘునాథపాలెం వంటి మండలాల్లో బీసీలకు 'సున్నా' (%వతీశీ%) రిజర్వేషన్లు కేటాయించడం బీసీల పట్ల వారి చిత్తశుద్ధిని స్పష్టం చేస్తోందన్నారు. బీసీలను రాజకీయంగా సమాధి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లు తగిన గుణపాఠం చెప్పాలని, బీసీ నాయకులు తమ వాటాను దక్కించుకోవడానికి పోరాడాలని పగడాల నాగరాజు పిలుపునిచ్చారు. మీడియా సమావేశ తదనంతరం దాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించినారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు మంచికంటి నరేష్, కోడి రెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ నాయకులు బలుసు మురళీ కృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు, నాయకులు వీరేందర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మధ్యలో ఉన్న డివైడర్ను గట్టిగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా బోల్తాపడింది . ఢీకొన్న తీవ్రతకు కారు నుజ్జునుజ్జైపోగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.మృతులు సిద్దేశీ జాయ్ (18), తండ్రి శ్రీనివాసరావు, ఇంటర్ సెకండియర్ విద్యార్థి, కొమ్మేపల్లి కాలనీ,మర్సకట్ల శశి (12), తండ్రి రాజబాబు, 6వ తరగతి విద్యార్థి, కొమ్మేపల్లి కాలనీ షాధిక్, చంద్రుగొండ. గాయపడిన వారుతలారి అజయ్, అన్నపురెడ్డిపల్లిఇమ్రాన్, చంద్రుగొండ.స్థానికుల సమాచారం మేరకు యువకులు సత్తుపల్లి నుండి బయలుదేరి వెళ్లి, తిరిగి సత్తుపల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది అని తెలిపినారు.ప్రమాద సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారు పరిస్థితిని, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## సేంద్రియ సాగు ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి..?

**మొదటిపేజీ తరువాయి**

సమాధానమిచ్చారు.**ఇప్పటివరకు రాష్ట్రాల్లో 3, 517 బీఆర్సీల ఏర్పాటు..** రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో 10,000 బయో-ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్ల(బీఆర్సీ)ను ఏర్పాటు చేసేందుకు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ( ఎన్ఎంఎన్ఎఫ్ ) సిద్ధంగా ఉందని, ఇప్పటివరకు 3,517 బీఆర్సీ లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్లస్టర్ స్థాయి సంస్థగా.. రైతులకు ప్రత్యేక శిక్షణ, ప్రదర్శనలు ఉంటాయని, సొసైటీలు, రైతు ఉత్పత్తి సంస్థలు, సహాయక బృందాలతో ఈ బీఆర్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఖమ్మం జిల్లాలో 6 బయో-ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్లు**

తెలంగాణ రాష్ట్రంలో సేంద్రీయ సాగు ప్రోత్సాహకానికి 250 బీఆర్సీ లను గుర్తించినట్లు, అందులో ఖమ్మం జిల్లాలో 6 ఉన్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. బీజామృత్, జీవామృత్, నీమాస్త్ర, దశపర్ని తదితర సేంద్రీయ ఎరువులను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువులకు బదులు.. పంటల్లో తెగుళ్ల నివారణకు, మంచి దిగుబడికి ప్రణాళిక ప్రకారం సేంద్రీయ సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. తల్లాడ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.

## సింగరేణి మండలంలో మొదలైన నామినేషన్ల పర్వం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిశంబర్ 3)మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్లు మొదలైన సందర్భంగా శ్రీమతి దీక్ష రైనా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ ఖమ్మం సింగరేణి గ్రామపంచాయతీ భాగ్యనగర్ గ్రామ పంచాయతీ సీతారాంపురం గ్రామ పంచాయతీ మరియు కోమట్ల గూడెం గ్రామ పంచాయతీలను సందర్శించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది.అని తెలుసుకొని వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోపి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం/ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే కొణిజెర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలాలలో డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 10 వరకు, రెండవ విడత ఎన్నికలు జరిగే కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలలో డిసెంబర్ 8 నుంచి డిసెంబర్ 13 వరకు, మూడవ విడత ఎన్నికలు జరిగే ఏన్కూర్, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాలలో డిసెంబర్ 11 నుంచి డిసెంబర్ 16 వరకు సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సేంద్రియ సాగు ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటి..?

**- పది వేల బయో - ఇన్ పుట్ పరిశోధన కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ, తెలంగాణ రాష్ట్రంలో పురోగతి వివరాలేంటి?**

**- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**- జవాబిచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి**



ఢిల్లీ: రైతులు తమ పంటచేలల్లో రసాయనిక ఎరువుల వినియోగానికి బదులుగా సేంద్రియ సాగును ప్రోత్సహించేలా బయో - ఇన్ పుట్ రీసెర్చ్ సెంటర్ల (బీఆర్సీ) ఏర్పాటుకు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. పరిశోధన కేంద్రాల పురోగతి వివరాలు తెలపాలన్నారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

**ఇప్పటివరకు రాష్ట్రాల్లో 3, 517 బీఆర్సీల ఏర్పాటు..**

రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో 10,000 బయో-ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్ల(బీఆర్సీ)ను ఏర్పాటు చేసేందుకు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ( ఎన్ఎం ఎన్ఎఫ్ ) సిద్ధంగా ఉందని, ఇప్పటివరకు 3,517 బీఆర్సీలను ఏర్పాటు చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్లస్టర్ స్థాయి సంస్థగా.. రైతులకు ప్రత్యేక శిక్షణ, ప్రదర్శనలు ఉంటాయని, సొసైటీలు, రైతు ఉత్పత్తి సంస్థలు, స్వయం సహాయక బృందాలతో ఈ బీఆర్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఖమ్మం జిల్లాలో 6 బయో-ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్లు**

తెలంగాణ రాష్ట్రంలో సేంద్రీయ సాగు ప్రోత్సాహకానికి 250 బీఆర్సీ లను గుర్తించినట్లు, అందులో ఖమ్మం జిల్లాలో 6 ఉన్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి తెలిపారు. బీజామృత్, జీవామృత్, నీమాస్త్ర, దశపర్ని తదితర సేంద్రీయ ఎరువులను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. రసాయనిక ఎరువులకు బదులు.. పంటల్లో తెగుళ్ల నివారణకు, మంచి దిగుబడికి ప్రణాళిక ప్రకారం సేంద్రీయ సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.

# జనరల్ స్థానంలో బీసీ సర్పంచ్ అభ్యర్థి



**కల్లూరు, డిసెంబర్ 03 (సూర్య న్యూస్) :** మండల పరిధిలో చంద్రుపట్ల సర్పంచి అభ్యర్థిగా బండి వాణి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మండల పరిధిలో చందుపట్ల గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చి బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అంకిత భావాన్ని తెలియజేశారు. సర్పంచ్ అభ్యర్థి తల్లిదండ్రులు రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థి తల్లి కుక్కా నాగమ్మ ఎంపీటీసీగా పనిచేశారు, తండ్రి కుక్కా యాలాద్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు,ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు తన తల్లిదండ్రుల గ్రామానికి చేసిన అభివృద్ధి తో ప్రజలే కాంగ్రెస్ పార్టీని ఆదరించి నన్ను గెలిపిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి బండి వాణి నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, వల్లభనేని అప్పారావు, కాటంనేని వీరభద్రరావు, చప్పిడి నరసింహారావు, వైకుంఠ బాబురావు, చప్పిడి గోపాలరావు, పైళ్ళ థామస్ పరిగడుపు వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య, బర్రె భారతీయ రాజ్, గంధం చిరంజీవి, పైళ్ళ నాగేశ్వరావు, వడ్డెబోయిన కృష్ణయ్య, నాగబత్తిని జయరాజు పలువురు పాల్గొన్నారు.

## ప్రారంభమైన నామినేషన్ల దాఖాల ప్రక్రియ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





ఎఅపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోటీకి నామినేషన్ల ప్రక్రియ ఊపొందుకుంది. మొదటిరోజు పెనుబల్లి మండలంలో ఏర్పాటుచేసిన 9 నామినేషన్ల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్లు అభ్యర్థుల సమర్పించారు. నామినేషన్ సమయం ముగిసే వరకు 9 పంచాయతీ లకు 12 మంది సర్పంచి పదవి పోటీకి నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు సభ్యులుగా ఆరు పంచాయతీలకు 16 మంది సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీల వారీగా బయ్యన్నగూడెం, చింతగూడెం, కొండ్రుపాడు, లంకపల్లి, కొత్తలంక పల్లి, సూరయ్య బంజర్, తెలగవరం, ఏరుగట్ల పంచాయతీలలో నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## ప్రారంభమైన మూడో విడత నామినేషన్లు

**కల్లూరు డిసెంబర్ 3(సూర్య న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మూడో విడత నామినేషన్లు ప్రారంభమయ్యాయి. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నేతలు తమ తమ అభ్యర్థులను ఖరారు చేస్తూ బుధవారం నామినేషన్లు షురూ చేశారు. ఈ క్రమంలో యర్రబోయినపల్లిలో సిపిఎం ఇతర పార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి పోట్రూ శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. వెన్నవల్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఖమ్మంపాటి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా వేల్పుల స్వాతి నామినేషన్ దాఖలు చేశారు.



## కల్లూరులో రేపటి నుండి శ్రీ మారెమ్మ తల్లి జాతర వేడుకలు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 3 :** మున్సిపాలిటీ పరిధి యన్ ఎస్ పీ క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న శ్రీ మారెమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ జాతర మహోత్సవ ఉత్సవాలు గురువారం నుండి డిసెంబర్ నెల 12వ తారీకు వరకు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపకులు మాచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు మీడియాతో అన్నారు అనంతరం వారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేశామని వారు మీడియాతో అన్నారు వివిధ మండలాలు గ్రామాల నుండి వేలాది మంది భక్తులు ఈ ఉత్సవ పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఇట్టి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు భక్తులకు పిలుపు నిచ్చారు.

## ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. యూనియన్ పెద్దలు గౌరవ సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు . గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేంద్ర కొత్త పాలకవర్గాలను సభ్యుల్ని ప్రమాణ స్వీకారం చేపించారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు గౌరవ ప్రెసిడెంట్ కిషన్, ఉపాధ్యక్షులు పాషా, ట్రెజరర్ గా సైదులు, సెక్రటరీగా షేక్ జానీ, ఉపాధ్యక్షులు 1 గిరి, ఉపాధ్యక్షులు టు భద్రం, ట్రెజరర్ 2 రామ్మూర్తి, జాయింట్ సెక్రెటరీ నామాల నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ 2 హనుమంతు, ఈసీ మెంబర్స్. వడ్లకొండ శీను, శ్రీకాంత్ , వెంకటేష్, అంజి, ఫయాజ్, దిలీప్, హలీం, ప్రమాణ స్వీకారం చేశారు నూతన ప్రెసిడెంట్ కిషన్ గ్రూప్ అభివృద్ధి కోసం గ్రూపులో ఉన్న సభ్యులకి ఏ సమస్య వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగినది గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు భారీ ఎత్తున హాజరు కావడం జరిగినది ప్రమాణస్వీకారం అనంతరం భోజనాల కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా సురేష్



**కల్లూరు, డిసెంబర్ 03 (సూర్య న్యూస్) :** మండల పరిధిలో మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీస్సులతో బుధవారం చిమ్మిరాల సురేష్ నామినేషన్ దాఖలు చేశారు. మర్లపాడు గ్రామం నుండి అభిమానులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొని నామినేషన్ కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేస్తున్న అభివృద్ధి తో పాటు గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయని దీమావ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 04 డిసెంబర్ 2025

# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

### -పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె వి కృష్ణారావు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



టేకులపల్లి గురుకులంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలిఅన్నారు. ఈ 5 సుత్రాలు సమతుల్య ఆహారం , ప్రశాంతమైన నిద్ర , శారీరక శ్రమ , పరిశుభ్రత , వినోదం అని అయన పేర్కొన్నారు. సమతుల్య ఆహారం అంటే విటమిన్లు , మినరల్స్ , పీచు పదార్థాలు , పిండి పదార్థాలు , మాంసం కృతులు , కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండాలన్నారు. పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం అని ఆయన తెలిపారు. ఐరన్ , క్యాల్షియం , జింకు . యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు , పాలకూర , మటన్ , బీట్రూట్ , మునగాకు , కిస్ మిస్ లు లాంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది అయన అన్నారు. నువ్వులు , తమలపాకులు , రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది అయన పేర్కొన్నారు. బూడిద గుమ్మడికాయ గింజలు , సన్ఫ్లవర్ గింజలు , పల్లీలు తినడం వల్ల జింకు వస్తది ఆయన తెలిపారు. ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అయన అన్నారు . కావున పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లం వేసి తాపించాలి అని అయన తెలిపారు . నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్ మరియు క్యాల్షియం వస్తాయన్నారు. ప్రశాంతమైన నిద్ర అంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్ర పోవాలి అని అయన తెలిపారు. దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది వివరించారు. శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతిరోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ , రన్నింగ్ , సైక్లింగ్ , యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు. దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు . విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహద పడుతుంది చెప్పారు. పరిశుభ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత లు ఉంటాయన్నారు . వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం , గోర్లు కత్తిరించుకోవడం . ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్ తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అని వివరించారు. పరిసరాల పరిశుభ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు , వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల దోమలు ఉండవు . దాని వలన మలేరియా , బోదకాలు , డెంగు లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి తెలియజేశారు. వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు , టీవీలలో కార్యక్రమాలు గాని , కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు అని ఆయన అన్నారు. దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు మరియు టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ల మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది . అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి ఆయన హెచ్చరించారు. హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు . కావున పొడి దుస్తులు ధరించాలి అని తెలిపారు. ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత , వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్న లత , కే శైలజ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.








## శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ సేవలు మరవలేనవి అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉద్యమకారుడు శ్రీకాంత్ చారీ వర్ధంతి ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్ చారీ అమరుడైయ్యారని పేర్కొన్నారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానంతో గౌరవించాలని సూచించారు. ఉద్యమకారుల సమస్యల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల ను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు గోపగాని శంకర్రావు,రాజేందర్, జెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు,నాగమణి, యం.వెంకటేశ్వర్లు. కాకామాను మల్లిఖార్జున్రావు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీ క్షేత్రంలో అన్నదానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



షిరిడీ క్షేతంలోని షిర్డీ సాయి బాబ సన్నిధిలో పెనుబల్లి సాయి భక్తులు అన్నదానం బుధవారం నిర్వయించారు...ప్రతి సవత్సరం పెనుబల్లి పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సాయి భక్తులు దత్త జయంతి పురస్కరించుకుని సాయి నాదుని దర్శించి పూజలు నిర్వఇస్తారు. అలాగే పలు ప్రాంతాలనుండి అక్కడకి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి చెందిన బెజవాడ. చంటి, బయ్యన్నగూడెం కు చెందిన నాగుల శ్రీను లు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి పీఠం భక్తులు బొర్రా శ్రీను, రామారావు, రావుల శ్రీను, తేజావత్ తావు, బొర్రా వెంకటేస్వర్లు, వంగా చెన్నారావు, వేముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల తాగునీటికి సింగరేణి జి.ఎం సాయం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని కిష్టారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో బోరు బాయి మోటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గత కొద్దిరోజులుగా విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థ పడడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు లేఖ ద్వారా తమ సమస్యను సత్తుపల్లి ఏరియా సింగరేణి జి.ఎం చింతల శ్రీనివాస్ కు తెలియపరిచారు. స్పందించిన జి.ఎం సిబ్బందిని ఆదేశించి 10 వేల రూపాయల విలువ కలిగిన మోటర్, సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించారు. తమ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన జి.ఎం కీ కృతజ్ఞతగా సహచర సిబ్బంది, విద్యార్థులతో కలిసి జి.ఎం కార్యాలయంలో చింతల శ్రీనివాసరావు, సహకరించిన సిబ్బందిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

### -టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం తరుపున రూ.50 వేల విలువైన బ్యాటరీ త్రీ వీలర్ ను లాటరీ ద్వారా కొండలరావు కు అందించారు.కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. జేఏసీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దివ్యాంగుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని సూచించారు.పెండింగ్ లో ఉన్న పెన్షన్స్ లను వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు. భాస్కర్రావు,వేణు, నాగేశ్వరరావు, వెంకట్, ఇస్లావత్ రామారావు, వీరన్న,పిలిల నాగరాజు, ఉపేందర్,పుల్లయ్య, నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాటమనేని నామినేషన్



**కల్లూరు, డిసెంబర్ 03 (సూర్య న్యూస్) :** మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటమనేని విజయలక్ష్మి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం, సిపిఎం పార్టీల మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన అభివృద్ధి, తమకు గ్రామ ప్రజలతో ఉన్న అనుబంధంతో ఎన్నికల్లో విజయం సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, తర్వాత కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కూడా గ్రామ అభివృద్ధికి కృషి చేశానని చెప్పారు. తాను గ్రామానికి చేసిన అభివృద్ధి, గ్రామ ప్రజలకు చేసిన సేవలు మా విజయానికి కారణం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, పైల్ల రాధాకృష్ణ , గోసు రమణయ్య, పైళ్ల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు

## -నేరచరిత్ర లేని అభ్యర్థులు

## -జన బలమా,అర్థ బలమా తేల్చేందుకు సమస్తమైన ఓటర్లు.












**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

సర్పంచ్ ఎన్నికలతో గ్రామాలలో రాజకీయంగా వేడెక్కుతుంది. మండలంలో ఉన్న 27 గ్రామ పంచాయతీలలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు,స్వతంత్ర అభ్యర్థులు, ఒకే పార్టీ నుండి రెబల్గా పోటీ చేసిన అభ్యర్థులు 73 మంది పోటీ చేయగా అందులో అనుభవం ఉన్న కొందరైతే మొదటగా పోటీ చేసే వారు మరికొందరు ఉండగా మహిళ అభ్యర్థుల్లోను, పురుషులు అభ్యర్థులలో చిన్న వయసు వారు బరిలో ఉన్నారు.ఏ గ్రామపంచాయతీలో సర్పంచులు ఏకగ్రీవం కాకపోవడంతో గోపవరం లో వార్డులు మొత్తము ఏకగ్రీవం చేసుకున్నారు. సర్పంచ్ అభ్య ర్థులు ఏక గ్రీవం కాకపోవడంతో ఓటర్ల మహా శ్రేయులు ఆనందాలకు అవధులే లేవని చెప్పిన దాంట్లో అతిశయోక్తి లేదు. పోటీలో ఉన్నవారు కొందరికి ధన బలం ఉంటే,మరికొందరికి జన బలం,ఉండగా మరి కొంతమందికి పార్టీ బలం ఉండటంవల్ల నువ్వా నేనా అన్నట్లుగా నిలి చారు. గడిచిన రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలు ఎన్నికలు లేకపోవడంతో సప్పి సడిగా ఉన్న గ్రామాలు స్థానిక సంస్థల ఎన్నికల వల్ల ఒక్కసారిగ పండగ వాతావరణం నెలకొంది.మండలంలో ఉన్న 27 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ కోసం 3 గ్రామ పంచాయతీల చొప్పున 9 ఆర్ వో కేంద్రాలను ఏర్పాటు చేసి 28 తేదీ నుండి ఉత్కంఠంతో నామినేషన్ ప్రక్రియ, పోటీ నుండి ఉపసంహరణ, అభ్యర్థుల సింబల్స్ కేటాయించే వరకు అభ్యర్థులతో ఆ ప్రాంతం మొత్తం గెలిపినాది అన్నట్లుగా మోహం భావాలు చూపించారు.తెలుగు వర్ణాలతో ఏర్పాటు చేసే సింబల్స్ కోసం ఎదురు చూశారు. అమ్మపాలెం ఆర్ ఓ పరిధిలోని చిన్నగోపతి,అమ్మపాలెం, రాజ్య తండా గ్రామపంచాయతీలలో వివిధ పార్టీలకు సంబంధించిన పదిమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అమ్మపాలెం పంచముఖ పోటీ,రాజ్య తండాలో ద్విముఖ పోటీ, చిన్నగోపతిలో త్రిముఖ పోటీ ఉండటంతో నువ్వా నేనా అన్నట్లుగా గట్టి పోటీ నెలకొంది.కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఒకరైతే మరొకరు స్వతంత్ర ఆలోచనతో బరిలో నిలిచారు. అమ్మపాలెం నుండి గాలిబ్ పాషా,ఎస్కే మస్తాన్, రాజ్య తండ నుండి మూడ్ వసంత,భానోత్ పుష్పవతి బరిలో నిలిచారు.

పుప్పాల నరసింహారావు,జడ రాజకుమార్ అభ్యర్థులు బీ అర్ ఎస్ అభ్యర్థులుగా బరిలో ఉండగా, సిపిఎం టిడిపి సీపీఐ పార్టీ బలపర్చిన కోసూరి శ్రీనివాసరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో వుండగా,చిన్నగోపతి గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ సిపిఐ పార్టీల అభ్యర్థులు సవళ్ల నాగేశ్వరరావు,పొట్లపల్లి జీడీయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు బరిలో నిలవగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న కోయిన్ని శంకర్రావు ను ఉపసంహరణ కోసం ఉత్కంఠముగా ఉదయము నుండి మూడు గంటల లోపు వరకు సంప్రదింపులు చేసిన వినక పోవడంతో సంబంధించిన నాయకులు ఒకింత అసహనానిక లోనయ్యారు.పలు గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థులు కూడా రెబల్గా నిలుచున్నారు.ఏది ఏమైనప్పటికీ తమను గెలిపించాలని కోరుతూ నేటి కే గ్రౌండ్ లో ప్రచారం పూర్తి చేసి ప్రచారం చేయనట్టుగానే ఉన్నారు.

ప్రభుత్వ నిబంధన ప్రకారం పోటీ చేసే అభ్యర్థులకు ఎటువంటి నేర చరిత్ర లేనివారిగా పరిగణిస్తూ ఆర్ ఓ (రిటర్నింగ్ అధికారి)అభ్యర్థులను ప్రకటించారు. పోటీ చేసే అభ్యర్థులకు తమ గుర్తింపు సింబల్స్ కోసం రాత్రి సుమారు 8.30 గంటల వరకు ప్రకటించక పోవటంతో పోటీ చేసే అభ్యర్థులు అసహనానికి గురయ్యారు. లక్ష్మీపురం గ్రామంలో 5గురు అభ్యర్థులు, రామ నర్సయ్య నగర్ 5, అమ్మపాలెం 5, చిన్న గోపతి 4, గుబ్బగుర్తి 4, అన్నవరం 3, చిన్న మునగాల 3, కొత్త కాచారం 3,పెద్ద మునగాల 3, సాలె బంజర 3, చిన్నగోపతి 3, పెద్దగోపతి 3, అమ్మపాలెం 5,అంజనాపురం 2, బోడియ తండా 2, గద్దలగూడెం 2, గోపవరం 2,గుంద్రతి మడుగు 2, లింగగూడెం 2, కొనిజర్ల 2, కొండ వనమాల 2, మల్లు పల్లి 2, మేకల కుంట 2, రాజ్య తండా 2, సింగరాయపాలెం 2, తీగల బంజర, తనికెళ్ళ 2, తుమ్మలపల్లి 2 చొప్పున బరిలో నిలిచారు.నేటి నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడంతో ఆశావాహులు తమ తమ గెలుపు కోసం చేయని ప్రయత్నాలే లేకపోలేదు.పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపును ఓటర్ల దేవుళ్ళు ఎవరిని దీవిస్తారు 11వ తారీకు వరకు 1000 కనులతో వేచి చూడాల్సినదే....

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులు కూర్చోరాదని అన్నారు. ఆటోను కండిషన్‌లో ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వారిని ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. ఆటోలకు హైఓల్టేజీ బల్బులు అమర్చి ఎదురుగా వచ్చే వారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మలి దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీ శ్రీకాంత్ చారి వర్ధంతి

## - సందర్భంగా ఇవే మా ఘన నివాళులు.

## -తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ లో తొలి అమరుడు అయిన కీ.శే.కాసోజు శ్రీ కాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ బచ్చల పద్మాచారి,, బ్రహ్మశ్రీ చెన్నోజు పుల్లయాచారి , బ్రహ్మశ్రీ తుమ్మనేపల్లి మురళీమోహన్ , బ్రహ్మశ్రీ చిట్టోజు రమేష్ , బ్రహ్మశ్రీ అనుముల సోమయాచారి , బ్రహ్మశ్రీ కేసోజు వీరాచారి , బ్రహ్మశ్రీ దెంచనాల రామాచారి , బ్రహ్మశ్రీ మండలోజు వాసుదేవా చారి , బ్రహ్మశ్రీ నర్సింగోజు క్రిష్ణామాచారి , బ్రహ్మశ్రీ గంటల సాంబశివరావు , బెజ్జంకి ప్రబాకరాచారి , ములకలపల్లి సంఘమేశ్వరావు , నంచర్ల నాగమని ,లి సంగమేశ్వర రావు ముదిరాజ్, పోతురాజు రమాదేవి ముదిరాజ్ , పెరుగు వెంకటరమణ , నరెందర్ , పమ్మిరవి , పాగి వెంకన్న , గోవిందా గురువయ్య , మిమిక్రీ భద్ర , లాయర్ అర్రురు ఇంద్రాచారి , నల్ల శేషయ్య , చిర్ర రవి , తెలంగాణ శీను తదితరులు పాల్గొన్నారు .

# కాటాలలో నకిలీ ఫోర్జరీ చేసిన చిప్ లను అమర్చి రైతులను మోసం చేస్తున్న ముఠా అరెస్టు




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పత్తి కొనుగోలు కాటాలలో నకిలీ ఫోర్జరీ చేసిన చిప్ లను అమర్చి రైతులను మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాటాలను తయారు చేస్తున్న ఆర్గనైజర్ అయిన హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్, జంపాల కోటేశ్వరరావు లను అరెస్టు చేసినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో అనేకమందికి నకిలీ కటాలను సరఫరా చేస్తునట్లు గుర్తించిన తల్లాడ పోలీసులు నిందుతుల నుంచి 5 మదర్ బోర్డులు(PCB) 4 చీప్ లు, రెండు కాంటాలు ఇతర పరికరాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ కాటాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.

# ఇంటింటా తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రచారం చేస్తున్న

## -మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.వార్డుల్లో ప్రతి ఓటరు ను కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.తనను నేలకొండపల్లి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా సేవ చేసేందుకు సర్పంచ్ గా తనకు ఒక అవకాశం కల్పిస్తే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని ఆమె తెలిపారు.ఇంటింటా ప్రచారం లో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న,మైసా శంకర్,వంగవీటి నాగేశ్వరరావు ,చిలకల సీతారామమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలంలో ఏకగ్రీవం సర్పంచులు..

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



మండలంలో మొదటి విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 6 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.జమలాపురం గ్రామ పంచాయతీ లో ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి తుళ్లూరి నిర్మల కుమారి, గట్ల గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా బండ్ల రాణి, కాచవరం గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్.ఫాతిమాభి,రామన్నపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి, కండ్రిక గ్రామ సర్పంచ్ భుక్యా రాము, చొప్పకట్లపాలెం గ్రామ సర్పంచ్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డిలు ఏకగ్రీవం అయ్యారు.

# పాఠశాల విద్యార్థుల తాగునీటికి సింగరేణి జి.ఎం సాయం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని కిష్టారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో బోరు బాయి మోటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గత కొద్దిరోజులుగా విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థ పడడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు లేఖ ద్వారా తమ సమస్యను సత్తుపల్లి ఏరియా సింగరేణి జి.ఎం చింతల శ్రీనివాస్ కు తెలియపరిచారు. స్పందించిన జి.ఎం సిబ్బందిని ఆదేశించి 10 వేల రూపాయల విలువ కలిగిన మోటర్, సంబంధించిన సామాగ్రిని పాఠశాలకు అందించారు. తమ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన జి.ఎం కీ కృతజ్ఞతగా సహచర సిబ్బంది, విద్యార్థులతో కలిసి జి.ఎం కార్యాలయంలో చింతల శ్రీనివాసరావు, సహకరించిన సిబ్బందిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోరు లెక్క తేలింది

## 19 సర్పంచ్ లు, 220 వార్డులు ఏకగ్రీవం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లా వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల పోరులో బుధవారం నాటికి నామినేషన్ ల ఉప సంహరణ ముగిసింది. పోరులో నిలిచేది ఎవరో తేలిపోయింది. అయితే జిల్లాలోని పలు సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యాయి. దింతో ఏకగ్రీవ పంచాయతీలయ్యాయి. ఆయా వివరాలను జిల్లా అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఫేస్ %×% లోని మొత్తం 192 గ్రామ పంచాయతీలకు గాను ఈ క్రింది గ్రామపంచాయతీలలో సర్పంచ్, అన్ని వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. బోనకల్ మండలంలోని కలకోట గ్రామపంచాయతీ, చింతకాని మండలంలోని రాఘవాపురం మరియు రేపల్లెవాడ గ్రామపంచాయతీలు, మధిర మండలంలోని సిద్దినేనిగూడెం, సైదల్లిపురం గ్రామపంచాయతీలు, వైరా మండలంలోని లక్ష్మీపురం గోవిందాపురం నారపునేనిపల్లి గ్రామపంచాయతీలు, రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి రేగుల చలక మంగ్య తండా రాములు తండా గ్రామపంచాయతీలు మరియు ఎర్రుపాలెం మండలంలోని గోసవీడు చొప్పకట్లపాలెం జమలాపురం కండ్రిక గట్ల గౌరారం , కాచవరం, వైరా మండలం పుణ్యపురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. జిల్లాలో మొదటి విడత ఏడు మండలాల్లో 192 సర్పంచ్ స్థానాలకు 19 సర్పంచ్ లు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలకు ఎన్నిక జరగనుంది. 1740 వార్డులకు గాను , 220 వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన 1520 వార్డులకు ఎన్నిక జరగనుంది.

# పంచాయతీ సమరానికి తల్లి కూతురు "సై"...

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**





పెనుబల్లి సర్పంచ్ పదవికి తల్లి కూతురు సమరానికి సై అంటున్నారు. పెనుబల్లి పంచాయతీ సర్పంచ్ పదవికి ప్రధాన పార్టీ ప్రధాన పార్టీల మధ్య పోటీ ఆసక్తి నెలకొంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు తల్లి కూతురుల మద్యే ప్రధాన పోటీ జరగనుంది. బుధవారం పెనుబల్లి మండలంలో నామినేషన్ పర్వం ఊపందుకుంది. డిసెంబర్ 17 జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో మండలంలో ఆసక్తికర ఎన్నికల చిత్రాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా పెనుబల్లి మండల కేంద్రంలో పెనుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తేజ వత్ సామ్రాజ్యం సర్పంచ్ గా పోటీ చేస్తుండగా సోయానా కూతురైన బానోతు పాప టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినిగా పోటీకి నిలబడింది. తల్లి కూతుర్లు సర్పంచ్ పదవికి వేరువేరు పార్టీల నుంచి పోటీ చేయటంతో ఆసక్తికర పరిణామం నెలకొంది. మండలంలో తల్లి కూతుర్లు సర్పంచ్ పదవికి పోటీ చేయటం పట్ల సర్వత్ర చర్చ కొనసాగుతుంది. అదేవిధంగా మండలంలో అనేక చోట్ల బంధువులు రక్తసంబంధికులు సర్పంచి వార్డు మెంబర్లకు పోటీ చేసే పరిస్థితులు నెలకొన్నాయి.

# 32 పంచాయతీలు...సర్పంచ్ లకు 161 నామినేషన్లు

## -300 వార్డులకు 663 నామినేషన్లు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు మూడు రోజుల పాటు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం సర్పంచ్ కు 161 నామినేషన్ లు దాఖలు చేశారు.300 వార్డులకు గాను 663 నామినేషన్ లు దాఖలు చేశారు.మండలం లోని ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్,8 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు.అదే విధంగా కట్టుకాచారం లో 8 వార్డులకు గాను 7 వార్డులకు సింగిల్ నామినేషన్ లు దాఖలు చేశారు.నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కి మొత్తం సర్పంచ్ స్థానం కు 10 నామినేషన్లు వేయగా...6 గురు జాబితాలో నిలిచారు.14 వార్డులకు గాను అధికంగా 58 నామినేషన్ లు దాఖలయ్యాయి. పైనంపల్లి పంచాయతీ కి 10 నామినేషన్లు వేశారు.



# షిరిడీ క్షేత్రంలో అన్నదానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



షిరిడీ క్షేతంలోని షిర్డీసాయి బాబ సన్నిధిలో పెనుబల్లి సాయి భక్తులు అన్నదానం బుధవారం నిర్వయించారు...ప్రతి సవత్సరం పెనుబల్లి పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సాయి భక్తులు దత్త జయంతి పురస్కరించుకుని సాయి నాదుని దర్శించి పూజలు నిర్వఇస్తారు. అలాగే పలు ప్రాంతాలనుండి అక్కడకి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి చెందిన బెజవాడ. చంటి, బయ్యన్నగూడెం కు చెందిన నాగుల శ్రీను లు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి పీఠం భక్తులు బొర్రా శ్రీను, రామారావు, రావుల శ్రీను, తేజావత్ తావు, బొర్రా వెంకటేస్వర్లు, వంగా చెన్నారావు, వేముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 04 డిసెంబర్ 2025





## కాంగ్రెస్‌కి హ్యాండ్.. కారెక్కిన 15కుటుంబాలు..

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

12లో

# బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్



## 12 మంది మావోయిస్టుల మృతి

## ఎదురుకాల్పుల్లో అమరులైన ముగ్గురు జవానులు

- ఇద్దరు డిఆర్జి జవానులకు గాయాలు
- భారీ సంఖ్యలో ఆయుధాలు స్వాధీనం





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**
చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని పశ్చిమ బస్తర్ అడవులు బుధవారం కాల్పుల మోతతో దద్దరిల్లాయి.ఈ ప్రాంతంలోని కేశ్ కుతుల్ అడవుల్లో భద్రత బలగాలకు,మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందగా ముగ్గురు జవానులు అమరులయ్యారు.మరో ఇద్దరు గాయపడ్డారు.మావోయిస్టులు ఉన్నారనే పక్కా సమాచారంతో దంతెవాడ, బీజాపూర్ జిల్లాల రిజర్వ్ ఫోర్స్, ఎస్టిఎఫ్,కోబ్రా, సిఆర్పిఎఫ్ సంయుక్త బలగాలు కేశ్ కుతుల్ అటవీ ప్రాంతంలో ఉదయం 9 గంటలకు సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించారని వారికి సాయుధ మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారని భద్రతా బలగాలు కూడా ధీటుగా స్పందించి ఎదురు కాల్పులు జరిపారని పోలీస్ అధికారులు వెల్లడించారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలాన్ని శోధించగా 12మంది మావోయిస్టుల మృతదేహాలు లభించాయని తెలిపారు.కాగా ఎదురు కాల్పుల్లో ముగ్గురు డిఆర్జి జవానులు అమరులయ్యారు,మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని వారికి చికిత్స అందిస్తున్నారని పోలీస్ అధికారులు తెలిపారు.

మిగతా 8లో




## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**
ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.



## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో నాటు బాంబు పేలుడు

### బాంబును నోట్లో పెట్టుకున్న కుక్క మృతి



12లో

# బిజెపిలో భగ్గుమన్న వర్గపోరు

- నడిరోడ్డుపై నాయకుల తిట్ల పురాణం
- సర్పంచ్ అభ్యర్థి ఎంపికలో రాజుకున్న వివాదం

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక ఎన్నికల్లో చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక విషయమై కమలం పార్టీలో కలహం రేగింది.రెండు వర్గాలుగా విడిపోయిన బిజెపి లీడర్లు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఎవరికి తోచిన కార్యక్రమాలు వారు చేస్తుండగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ఈ రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టింది. తత్ఫలితంగా నాయకులు నడిరోడ్డుపై తిట్టుకోవడం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. మేజర్



పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎట్టి ఆమని తో మండల అధ్యక్షుడు నూప రమేష్, జిల్లా నాయకుడు గూనూరి రమణ నామినేషన్ దాఖలు చేయించారు.

మిగతా 8లో

సూర్య

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

(మొదటిపేజీ తరువాయి)

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ అవుటుపల్లి రాంబాబు, సిపిఎం పార్టీ ఎండి. సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.



## తొలిరోజు నామమాత్రంగా నామినేషన్లు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

గుండాల మండలంలో తొలిరోజు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు నామమాత్రంగానే వచ్చాయి. గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కేంద్రంలో గుండాల సర్పంచ్ గా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థిగా ఈసం శంకర్, రోల్లగడ్డ సర్పంచ్ అభ్యర్థిగా న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన పూణెం విజయ, మామ కన్ను గ్రామ పంచాయతీ కేంద్రంలో ముత్తాపురం సర్పంచ్ అభ్యర్థిగా ఒకరు, ముగ్గురు వార్డు మెంబర్లు గా నామినేషన్ దాఖలు చేశారు.




## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని ఎస్ ఆర్ ప్రైమరీ స్కూల్ లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి అశోక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ క్రైమ్ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఆన్లైన్ కంప్లైంట్ చేయాలని మరియు నేరం జరిగిన వెంటనే ఒక గంటలోపు 1930 కి కాల్ చేస్తే బాధితుల డబ్బులు పోకుండా హోల్డ్ చేసి వారికి వెంటనే న్యాయం జరుగుతుందని తెలియజేశారు. అలాగే సోషల్ మీడియాలో ఫోటోలు అప్లోడ్ చేయడం గాని అనుమానితుల లింకులు ఓపెన్ చేయడం గాని తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం గాని చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జితేందర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఎన్కౌంటర్ గురించి బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి సుందర్ రాజ్ మాట్లాడుతూ రెండు జిల్లాల సరిహద్దుల్లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్న కారణంగా సవివరణాత్మకంగా సమాచారం ఇవ్వలేక పోతున్నామని ఆపరేషన్ పూర్తయిన తర్వాత అధికారిక సమాచారం ఇస్తామని తెలిపారు.ఎదురు కాల్పుల్లో డిఆర్జి హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, డిఆర్జి కానిస్టేబుళ్ళు దుకారు గొండె, రమేష్ సోడి లు అమరులైయ్యారు. డాక్టర్ సోమదేవ్ యాదవ్ అనే డిఆర్జి సిబ్బంది తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనకు ప్రస్తుతం వైద్య చికిత్సలు జరుగుతున్నాయని పోలీస్ వర్గాలు తెలిపాయి. ఘటనా స్థలంలో ఎస్ ఎల్ ఆర్, 303, ఇన్సాస్ తుపాకులను, పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని ఇంకా సెర్చింగ్ ఆపరేషన్ జరుగుతుందని ఆపరేషన్ పూర్తయిన తర్వాత తదుపరి వివరాలను వెల్లడిస్తామని వారు తెలిపారు.





# దమ్మపేట పంచాయతీలో బిఆర్ఎస్ జెండా ఎగరాల్సిందే

- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టండి
- నాయకులందరూ సమన్వయంతో పని చెయ్యాలి
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- దమ్మపేట పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ గా దారా మల్లికార్జునరావు

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**

దమ్మపేట పంచాయతీ బిఆర్ఎస్ కొట్టాల్సిందేనని,బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిం చాలని,నాయకులందరూ సమన్వయంతో పని చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం దమ్మపేటలో పంచాయతీ నాయకులతో ఆయన సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ గా మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావుని నియమించారు. అలాగే సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగింద న్నారు.దమ్మపేట పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం, కోర్టు ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరు, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్,హెల్త్ సబ్ సెంటర్ వంటి ఎన్నో పనులు చేశామని ప్రజలకు వివరిం చాలని సూచించారు. అదేవిధంగా మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన మోసాలను కూడా ప్రజలకు తెలియజేయాల న్నారు. గత 2ఏండ్లుగా గ్రామాలను ఎందుకు ఎండబెట్టారో ఎన్నికలు రాగానే గ్రామాలమీద ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందో ప్రజలకు అర్థం అవుతుందని.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సిట్.స్టాండ్ తప్ప ఇంకేమి ఉండదని ఎద్దేవ చేశారు.అదే టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గల్లా పట్టి పనులు చేపిస్తారని, టిఆర్ఎస్ నాయకులు కూడా సమన్వయంతో పని చేసి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.అనంతరం యార్లగడ్డ ఏసు బాబు తండ్రి యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఇటీవలే స్వర్గస్థులు అవడంతో వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీ పీ దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,అబ్దుల్ జిన్నా,యార్లగడ్డ బాబు, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీను,పాకనాటి శ్రీను,పసుమర్తి రామ్ భద్రం,రూపా రాంబాబు,శేషాద్రి,సున్నం శ్రీను, భవాని, సాయి, ఆనంద్, రాజు, తదితరులు ఉన్నారు.

# బిజెపిలో భగ్గుమన్న వర్గపోరు

(మొదటిపేజీ తరువాయి)

పోటీదారుల తుది జాబితా విడుదల చేయగానే మరొక వర్గం జిల్లా నాయకులు బిట్రగుంట క్రాంతి కుమార్, బిజెపి సీనియర్ నాయకులు సాధం లోకనాదం,ఆలెం సమ్మయ్య తదితరులు జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నాయకులు కుంజా ధర్మ సమక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నర్సవేణిని బిజెపి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఇప్పటికే ఎడ మొహం పెడ మొహం గా ఉంటున్న రెండు వర్గాల నాయకుల మధ్య అగ్గి మరింతగా రాజుకుంది. రాత్రి 8 గంటల సమయంలో బస్ స్టాండ్ ఏరియాలో ఉన్న ఒక టీ దుకాణం ముందు బిజెపి నాయకులు క్రాంతి కుమార్ లోకనాథం చిడెం గోపి తదితరులు మాట్లాడుతూ ఉండగా అక్కడికి తన అనుయాయులతో వచ్చిన మండల అధ్యక్షుడు నూప



రమేష్ నేనుండగా నువ్వెలా సర్పంచ్ అభ్యర్థిని నిర్ణయిస్తావు అని వాగ్వాదానికి దిగాడు. జిల్లా అధ్యక్షుడి నిర్ణయం మేరకే తాము సర్పంచ్ అభ్యర్థిగా నర్సవేణిని ప్రకటించామని క్రాంతి కుమార్ తెలుపగా మండల అధ్యక్షుడు తిట్ల పురాణం అందుకున్నాడు. రేపటినుండి నువ్వెలా ప్రచారం చేస్తావో చూస్తానంటూ సవాల్ విసిరాడు. జిల్లా నాయకులు క్రాంతి కుమార్ మాత్రం చర్ల మండలంలో జిల్లా నాయకుడిగా చెప్పుకుంటున్న ఒక వ్యక్తి పార్టీలో వర్గపోరుకు కారణమని ఆయనే గొడవలకు ఆజ్యం పోస్తున్నాడని తెలిపారు.ఈ గొడవను ఆద్యంతం వీక్షించిన స్థానిక ప్రజలు గ్రూపు రాజకీయాలు చూసి ముందు నిర్ఘాంత పోయిన తర్వాత నవ్వుకున్నారు. జాతీయ పార్టీ బిజెపి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నడిరోడ్డుపై నాయకులు గొడవ పడడంపై బిజెపి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మేజర్ పంచాయతీకి పక్కనే ఉన్న కేశవాపురం గ్రామ పంచాయతీకి బిజెపి తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయకపోవడం గమనార్హం.బిజెపి పార్టీ జిల్లా నాయకత్వం ఈ విషయంపై స్పందించి ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీ పరువు బజారున పడకుండా చూడాలని బిజెపి అభిమానులు,ప్రజలు కోరుతున్నారు.

## జగ్గారం సర్పంచ్.. 8 వార్డులు ఏకగ్రీవం



**మణుగూరు ఆర్ సి/ పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలోని జగ్గారం గ్రామపంచాయతీ సర్పంచ్ గొగ్గల సుహాసిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమెతోపాటు ఆ గ్రామపంచాయతీ 8 వార్డులు కూడా ఏకగ్రీవం అయినట్లుగా అధికారులు తెలియజేశారు. జగ్గారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన పత్రాన్ని ఎన్నికల అధికారులు సర్పంచ్ సుహాసిని కి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపు ఏకగ్రీవానికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారి సంకీర్త్, ఎన్నికల అధికారులు సక్రు, లక్ష్మణ రావు, తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- పవన్ కోనసీమ విషయంలో తెలంగాణ మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం
- జనసేన ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి మద్ది సాయికుమార్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
కోనసీమ పర్యటనలో భాగంగా కోనసీమ విషయంలో జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన దిష్టి వ్యాఖ్యలకు తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పై తెలంగాణ రాష్ట్రమంత్రులు, ప్రతిపక్ష నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను జనసేన పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి మద్ది సాయికుమార్ పార్టీ నాయకులతో కలిసి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ కొబ్బరితోటలు, పచ్చదనం విషయంలో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు తెలంగాణను కించపరిచేలా లేవని ఆయన వ్యాఖ్యలను తెలంగాణ మంత్రులు వక్రీకరించారని తప్పుగా అర్థం చేసుకున్నారని ఆవేదన వెళ్లగక్కారు. ఆనాడు తెలంగాణ రావాలని కోరుకున్నవారిలో పవన్ కళ్యాణ్ ఒకరనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. తెలంగాణ భాష అన్న ఇక్కడి ప్రజలు అన్నా మా నాయకుడికి అమితమైన ప్రేమ అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల్ని కించపరిచేలా పవన్ వ్యాక్యాలు ఉన్నాయంటూ ఆయన సినిమాలను ఆపుతామంటూ మాట్లాడటం సబబు కాదని తెలంగాణ నుంచి మా నాయకుడిని ఎవరెన్ని కుట్రలు చేసినా వేరుచేయలేరనీ ఇకనైనా అపార్థ ధోరణితో చేస్తున్న ఈ భూటకపు ప్రచారాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. బల్మూరి వెంకట్ మా నాయకుడిని పరిగెత్తిస్తాం అంటూ అన్నారని యువత, తెలంగాణ ప్రజలు పవన్ తోనే ఉన్నారని ఆయనను ఆపడానికి దరిదాపుల్లోకి కూడా రాలేరని ఇంకోసారి పబ్లిసిటీ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేత నేత మద్ది సాయికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మెడబోయిన కార్తీక్, శ్రీను, బ్రహ్మం, సందీప్, ఫయాజ్, సాయి, హేమంత్, ఖలీం, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నేషనల్ అగ్రికల్చర్ ఎడ్యుకేషన్ డే

- అగ్రికల్చర్ కాలేజీలో కార్యక్రమం
- పలు స్కూళ్ల నుంచి పాల్గొన్న విద్యార్థులు

**అశ్వారావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
అశ్వారావుపేటలోగల వ్యవసాయ కళాశాల లో జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం (నేషనల్ అగ్రికల్చర్ ఎడ్యుకేషన్ డే) ఘనంగా నిర్వహించారు. భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి, కేంద్ర వ్యవసాయ మంత్రిగా సేవలందించిన డా. రాజేంద్ర ప్రసాద్ జయంతిని జరుపుకుంటారు. రాష్ట్రం లోనే వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల సమ్మేళనంతో ఖ్యాతిని గడించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల వ్యవసాయ రంగం లో తనదైన ముద్ర వేసిందని కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత కుమార్ పేర్కొన్నారు. అశ్వారావుపేటలో గల వివిధ పాఠశాల లోనుంచి విద్యార్థులు కళాశాలకు క్షేత్ర పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయానికి సంబంధించిన నమూనాలు తయారుచేసి పాఠశాల



విద్యార్థులకి ప్రదర్శించారు. వ్యవసాయంలో జరిగే మార్పులు, ఆధునీకరణ, మట్టి పరీక్షలు, యాంత్రీకరణ, ఉద్యానవన మొక్కలు, సాంకేతికత మొదలగు విషయాల పై కళాశాల విద్యార్థులు ప్రదర్శన లో చర్చించారు. ఈ కార్యక్రమంలో డా. ఐ.వి.ఎస్. రెడ్డి, డా. రాంప్రసాద్, డా. నాగాంజలి, డా. నీలిమ, డా. కృష్ణ తేజ, డా. దీపక్ రెడ్డి, డా. శ్రావిక, హిమశ్రీ, చందన, పావని కళ్యాణి, సాయి దుర్గ, కమల మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు ప్రత్యేక చట్టాలు

- ఇల్లందు కోర్టుజడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు కోర్టు నందు ఇల్లందు మండలం న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూసే ధోరణి ఉందని ఆధోరణిని మార్చుకోవాలని వారికి కూడా ప్రత్యేకచట్టాలు ఉంటాయని తెలిపారు. చదువు, ఉద్యోగాల భర్తీ, పనిచేసే విషయంలో వారికి కూడా సమానహక్కులు ఉన్నాయని దివ్యాంగులకు ఉద్యోగ నోటిఫికేషన్లో కోట ఉంటుందని సొంత తెలివితేటలతో ఏదైనా వ్యాపారాన్ని ప్రారంభించినట్లయితే తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలియజేశారు.కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దివ్యాంగుల సేతు యాప్ అనే ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేసినారనీ ఈ యాప్ ద్వారా చదువుకున్న దివ్యాంగులు వారి సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం సులభంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని, ఈ యాప్ గురించి అవగాహన లేని దివ్యాంగులు దగ్గర్లోఉన్న మీసేవ కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని వెసులుబాటు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జడ్జి చేతులమీదుగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులను శాలువాతో సత్కరించి వారికి పండ్లుఫలాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తికార్తిక్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం సోదరులు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న దృశ్య జిల్లాలోని ముస్లిం సోదరులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ కార్యదర్శి ఎండి ఇబ్రహీం కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ముస్లింల హక్కులకు న్యాయం జరుగుతుందని, అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే అన్ని పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సర్వమత సమానత్వాన్ని చాటి చెప్పేందుకు ఏఐసిసి నేత రాహుల్ గాంధీ అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరు హర్షించాలని కోరారు. బిజెపి ఓట్ల చోరీ ని వార్డుల్లో తిరిగి ప్రజలందరికీ తెలియజేశామని, ఇప్పటికైనా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని ఇబ్రహీం కోరారు.



# అభిషేకప్రియనే..శరణమయ్యప్ప



- భక్తులచే విశేష పూజలందుకున్న శ్రీ మణికంఠుడు

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

హరిహర సుతుడు అయ్యప్పస్వామికి బుధవారం మణుగూరు శ్రీ నీల కంఠేశ్వర స్వామి దేవాలయంలో మహాశివుని సన్నిధిలో అభిషేకం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామచంద్రమూర్తి మరియు పురోహితులు అద్వైత్ శర్మ గురుస్వామి అష్టాదశ ద్రవ్యాలతో అయ్యప్ప స్వామికి తోటి అయ్యప్ప స్వాములచే అభిషేకం నిర్వహించారు.అయ్యప్పలు మరియు భక్తుల నడుమ స్వామి వారి అభిషేకం ఎంతో భక్తి శ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు.కార్తీక మాసం మొదలు నుండి ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నామని..అభిషేక ప్రియుడైన అయ్యప్పస్వామి అభిషేకంలో పాల్గొనడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని, తమ చేతితో స్వయంగా అయ్యప్పకు అభిషేకం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలియజేసారు.ఈ యొక్క అభిషేక కార్యక్రమంలో, మన్నే మధు స్వామి, కామాద్రి ప్రశాంత్ స్వామి, కన్నె, కత్తి, గంట, గద,పెరు, గురు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి నగర్ సర్పంచ్ బరిలో టిడిపి అభ్యర్థి చాందావత్ రమేష్ బాబు

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**



ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ సర్పంచ్ స్థానానికి తెలుగు దేశం పార్టీ తరఫున చందావత్ రమేష్ బాబు పోటీ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నా స్థానిక సంస్థలో టీడీపీ పోటీలో ఉంటుందనీ, ఇల్లందు మండలంలో విజయ లక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఎన్నికలో టీడీపీ పోటీ చేస్తుందని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. గత 20సంవత్సరాలనుండి తెలుగుదేశం పార్టీ లో పని చేస్తున్నా విద్యార్థి సంఘ నేత చాందావత్ రమేష్ బాబు సర్పంచ్ అభ్యర్థి పోటీ చేస్తున్నాడు అని, రమేష్ బాబు గత స్థానిక సంస్థ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై పోటీ చేశాడు అని, విద్యావంతుడు, స్థానిక ప్రజలకు అందుబాటులోఉంటూ,విజయలక్ష్మి నగర్ ప్రజలకు అవసరాలు తెరుస్తూ, ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నాడు అని, ఓసీ నివాసితులకు ఆర్ అండ్ ప్యాకేజీ ప్రకటించాలని అదేవిధంగా, స్థానికంగా ఉంటున్నా కోటర్స్ లో ఉంటున్న ప్రజలను క్వార్టర్స్ చెప్పాలని, అదేవిధంగా స్థానికంగా ఉంటున్న ప్రజలకు వారి ఇళ్లకు స్థలాలను ప్రభుత్వం రెవెన్యూ వారికి అప్పగించి ద్వారా ప్రజలకు పట్టాలు అందించాలని, ఓపెన్ కాస్ట్ ఉద్యమం లో కీలకంగా వ్యవహరించిన రమేష్ బాబు మా అభ్యర్థిగా ప్రకటించి రామన్న ఎన్నికల్లో విజయలక్ష్మి నగర్ ప్రజల ఆశీస్సులతో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా చాందావత్ రమేష్ బాబు గెలుస్తున్నడనీ ముద్రగడ వంశి ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీలలో వార్డులో కూడా పోటీ చేస్తున్నాం అని, బాలాజీ నగర్ గ్రామ పంచాయితీ లో కూడా వార్డులలో పోటీ చేస్తున్నాం అని వారు తెలిపారు.






## 19వ భారత స్కౌట్స్, గైడ్స్ జాతీయ జంబోరీలో

# పాల్గొన్న మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థులు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**



నవంబర్ 23నుండి 30వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఘనంగా నిర్వహించబడిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జంబోరి కార్యక్రమంలో ఇల్లందు మార్గదర్శిని పాఠశాల నుండి తొమ్మిదిమంది స్కౌట్స్, ఆరుగురు గైడ్స్ తెలంగాణ రాష్ట్రం తరపున వివిధ పాఠశాలలతో పాటు పాల్గొని సత్తా చాటారు. వీరికి పాఠశాల స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ సారథ్యం వహించారు. ఈ జంబోరీలో దాదాపు 250 అంశాలలో వివిధస్థాయిలలో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్స్, ట్రోఫీలను గెలుపొందారు. పాఠశాల డైరెక్టర్స్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు విద్యార్థినీ విద్యార్థులను, స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ. .ఇల్లందు నుండి మొదటిసారి ఈకార్యక్రమానికి హాజరైన ఘనత తమ మార్గదర్శిని పాఠశాలకు చెందుతుందని అన్నారు. అదేవిధంగా తమమీద విశ్వాసాన్ని ఉంచి తమపిల్లలను దాదాపు 15 రోజులుపాటు ఈ కార్యక్రమం కోసం పంపించినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం వంటి విషయాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ తెలియజేశారు.





# సహోదర రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**ఇల్లందు, ఆర్ సీ,సూర్య (మేజర్ న్యూస్)**

జనవరి 30న జరిగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేస్తున్న ముద్దసాని సహోదరు రెడ్డి బుధవారం నాడు ఇల్లెందు కోర్టుకు విచ్చేసి ఇల్లెందు బార్ అసోసియేషన్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా జరగబోయే ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సహోదరురావు కోరారు. అదేవిధంగా ఇల్లెందుబార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు బార్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేసే అడ్వకేట్ల సంక్షేమానికి కృషి చేయుట జరిగినదని అన్నారు . గతంలో మాదిరిగానే రాష్ట్రంలోని అడ్వకేట్లు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు సహోదరు రెడ్డి ని శాలువ కప్పి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మల్లికార్జునరావు, దంతాల ఆనంద్, కర్ణాకర్, మామిడి సత్య ప్రసాద్, పెద్దూరి వెంకటనరసయ్య, ధ్యానం వెంకటేశ్వర్లు, రబ్బాని, నారాయణ, రవి, సత్యనారాయణ, శశికిరణ్, సతీష్ తదితరులు ఉన్నారు.

# సీఎం పిఎఫ్ లెక్కలు చెప్పాలి

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూ)**



సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు వెంటనే చెప్పాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావలి డిమాండ్ చేశారు.టియుసిఐ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మ కి వినతి పత్రం అందజేసారు. అనంతరం కమిషనర్ కి వివరిస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ప్రతినెల వేతనాలలో కట్ చేసిన సీఎం పిఎఫ్ పైసలు కార్మికుల ఎకౌంటులో 2023 తర్వాత, జమా కావడం లేదన్నారు.వెంటనే ఎవరి జీవతంలో కట్ చేశారో ఆకట్ చేసిన పైసలు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని కోరారు.దీనికి స్పందించిన కమిషనర్ కార్మికుల లెక్కలు ఇల్లందు సింగరేణి అధికారులు పంప లేదన్నారు. పంపించిన వెంటనే వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. సీఎం పిఎఫ్ ఆఫీసులో పెండింగ్ లేవని వారు తెలియజేశారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా కార్మికుల పైసలు లెక్కలు వెంటనే సీఎం పిఎఫ్ ఆఫీసుకు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు .



## బ్యాలెట్ బాక్సులు వచ్చేసాయ్..

మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)

పంచాయతీ ఎన్నికల సందర్భంగా మణుగూరు, పినపాక మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు ఆయా మండలాలకు వచ్చేసాయి. బుధవారం జిల్లా కేంద్రం నుండి మణుగూరు మండలానికి 49, పినపాక మండలానికి 150 బ్యాలెట్ బాక్సులు ఎంపీడీఓ కార్యాలయాలకు చేరుకున్నాయి. ఈ నెల 11 వతేదీన తొలి విడత పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పల్లెల్లో పంచాయతీ హడావుడి నెలకొంది.

## కిష్టాపురం సర్పంచ్ ఏకగ్రీవం...

మణుగూరు ఆర్ సి/ పినపాక, సూర్య(మేజర్ న్యూస్)

మండలంలోని కిష్టాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కారం పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో తోపాటు ఆ గ్రామపంచాయతీ 6 వార్డులు కూడా ఏకగ్రీవం అయినట్లుగా అధికారులు తెలియజేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కారం పాపారావు గెలుపొందిన పత్రాన్ని ఎన్నికల అధికారులు సర్పంచ్ అభ్యర్థికి అందజేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించండి

- పాపకొల్లులో ఓటర్లకు అవగాహన కల్పించిన డీఎస్పీ అబ్దుల్ రహమాన్
- ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచన

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)

మండలంలోని పాపకొల్లు గ్రామంలో ఓటర్లకు బుధవారం కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని,శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. వివాదాలు, వ్యక్తిగత దూషణలు చేయకుండా సర్పంచ్,వార్డు సభ్యులు ప్రచారం నిర్వహించుకోవాలని తెలిపారు.అవాంఛనీయ సంఘటనలు,వివాదాలకు పాల్పడినా..ప్రోత్సహించినా.. ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి,సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు

- నాటు బాంబును కొరికి కుక్క మృతి
- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్‌పై ఒక కుక్క నాటు బాంబును కొరికి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుందని, ఉల్లిగడ్డ ఆకారంలో తయారుచేసిన ఈ నాటుబాంబు అడవి జంతువులను వేటాడటానికి ఉపయోగించే విధంగా ఉందని ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలోని చెత్త పడేసే ప్రదేశంలో పడి వున్న నాటు బాంబును ఆ కుక్క తినే పదార్థం అనుకొని తీసుకువచ్చి రైల్వే ట్రాక్‌పై కొరకడంతో అది పేలిపోయిందని ఆయన వివరించారు. ఘటన అనంతరం నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సంఘటనలో ఇతర ఎటువంటి కోణం లేదని, ఇది పూర్తిగా అడవి జంతువులను వేటాడటానికి ఉంచిన నాటు బాంబు మాత్రమేనని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనను తప్పుదారి పట్టించే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయరాదని ఆయన సూచించారు.




# ప్రారంభమైన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

- మండల వ్యాప్తంగా 7 సర్పంచ్,11వార్డు స్థానాలకు నామినేషన్ లు దాఖలు
- నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారి, ఎంపీడీఓ అజయ్

(జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)

రాష్ట్రంలో 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా మూడవ విడతలో జూలూరుపాడు మండల వ్యాప్తంగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది.మండల ఎన్నికల నిర్వహణ అధికారి పురేటి అజయ్ మండల పరిధిలో ఆరు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసారు. మండలంలోని గుండెపుడి నామినేషన్ కేంద్రాన్ని ఎంపీడీవో పూరేటి అజయ్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీ పరిశీలించారు.అనంతరం మండల ఎన్నికల అధికారి పురేటి అజయ్ వివరాలు వెల్లడించారు.మండల పరిధిలోని గ్రామ పంచాయతీలు గాంధీనగర్ 1,గురువాగుతండా 1,మాచిన పేట 1,నల్లబండబోడు 1, సాయిరాం తండా 2, సూరారం 1 మొత్తం 7 సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసారని తెలిపారు.గ్రామాల వారీగా కాకర్ల 1,మాచిన పేట 6, నల్లబండబోడు 2, పాపకొల్లు 2 మొత్తం 11వార్డులకు అభ్యర్థులు నామినేషన్ లు స్వీకరించామని పేర్కొన్నారు.సర్పంచ్,వార్డు అభ్యర్థులు వారికి ముందుగా తెలిపిన నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో దరఖాస్తులను సమర్పించాలని అజయ్ తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ పంచాయతీల వారీగా సర్పంచ్ అభ్యర్థులు

సూరారం గ్రామ పంచాయతీకి బానోత్ శివ,సాయిరాం తండా గ్రామ పంచాయతీకి ధారావత్ రోజా,తేజావత్ సుమన్, నల్లబండబోడు గ్రామ పంచాయతీకి బచ్చల ఝాన్సీరాణి,మాచిన పేట గ్రామ పంచాయతీకి బానోత్ కిషన్, గురువాగుతండా గ్రామ పంచాయతీకి బానోత్ లక్ష్మి, గాంధీనగర్ గ్రామ పంచాయతీకి ధారావత్ దేవిక లు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ లు సమర్పించారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల కార్యక్రమాన్ని జూలూరుపాడు మండల అభివృద్ధి అధికారి పూరేటి అజయ్,మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకీలాల్ తిలకించారు.పూరేటి అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి బి జుంకీలాల్ మాట్లాడుతూ దివ్యాంగులకు వారి యొక్క విద్య అభ్యాసం వంటి విషయాలలో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని దివ్యాంగ బాలబాలికల యొక్క తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో నిరుత్సాహ పడకుండా పిల్లల యొక్క సంపూర్ణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో ఒక స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్ ఏ,మాచినపేట పాఠశాలలో మరొక స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్జీటీ,మండలంలో ఇద్దరు ఐఆర్పీలు దివ్యాంగ పిల్లల సకల అవసరాలను తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వీరి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రతి సోమ, బుధవారం రెండు రోజులు ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు స్థానిక జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుందని, దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, మండలంలోని దివ్యాంగ బాలబాలికల గుర్తింపు వారి అవసరాలు తీర్చడం వారికి సకాలంలో సమాచారం అందించి సదరం సర్టిఫికెట్లు, సహాయ ఉపకరణాలు పొందే విధంగా కృషి చేసినటువంటి మండల ఐఇఆర్పీలు సాంబశివరావు, శ్రీనివాస్ లను విద్యాశాఖ అధికారి అభినందించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైనటువంటి దివ్యాంగ బాలబాలికలు అందరికీ అండర్ 14 అండర్ 17 విభాగాల్లో రన్నింగ్, మ్యూజికల్ చైర్, క్యారమ్స్, చెస్ ఆటలు పోటీలు నిర్వహించారు.ఈ ఆటలలో పాల్గొన్న దివ్యాంగ బాలబాలికలకు ఎంపీడీఓ అజయ్ బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రులు, అధికారులు, జూలూరుపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,ఫిజియోథెరపిస్ట్ శ్రీజ పాల్గొన్నారు.






## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో
# నాటు బాంబు పేలుడు

**–బాంబును నోట్లో పెట్టుకున్న కుక్క మృతి**

**కొత్తగూడెం క్రైమ్ సూర్య మేజర్ న్యూస్)**

కొత్తగూడెం రైల్వే ట్రాక్ వద్ద మంగళవారం చోటుచేసుకున్న ఘటన స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఒక కుక్క నోట్లో పెట్టుకుని తీసుకొచ్చిన నాటు బాంబు పేలి అక్కడికక్కడే మృతి చెందింది. ఒక సంచిలో ఉన్న ఆరు నాటు బాంబుల్లో ఒకటి కుక్క తీసుకుని రావడంతో అకస్మాత్తుగా పేలింది. బాంబును కుక్క కొరకడంతో పేలుడు సంభవించిందని పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. మిగిలిన ఐదు నాటు బాంబులను జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనపై స్టేషన్‌కు చేరుకున్న త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ పరిశీలించారు. నాటు బాంబు పేలడంతో హుటాహుటిన పోలీసు సిబ్బంది చేరుకొని పోలీసు జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. ప్రాథమిక దర్యాప్తులో ఇవి అడవి పందుల కోసం పంటల చెలలో పెట్టే నాటు బాంబులుగా అనుమానిస్తున్నట్టు చెప్పారు. జీఆర్పీ ఎస్ఐ సాయి కేసును దర్యాప్తు చేస్తు న్నారు. పోలీసులు పూర్తి వివరాల కోసం విచారణను కొనసాగిస్తున్నారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా
# అందరూ సహకరించాలి

- **శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**
- **ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

**మణుగూరు ఆర్ సి /పినపాక, సూర్య(మేజర్ న్యూస్)**

అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎటువంటి సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగేందుకు అందరూ సహకరించాలని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు కోరారు.బుధవారం పినపాక మండలంలోని సీతారాంపురం గ్రామంలో డీఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సురేష్‌తో కలిసి ఆయన ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలు, దాడులు, అల్లర్లు జరగకుండా ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును భయభ్రాంతులకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీల కోసం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌కి హ్యాండ్.. కారెక్కిన 15కుటుంబాలు..

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని మల్కారం, రాచూరీపల్లి గ్రామాలకు చెందిన సుమారు 15 కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలు తెలుసుకుంటున్నారని...అందరూ సమర్ధవంతంగా పని చేసి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో మల్కారం నుండి దేరంగుల ప్రసాద్, చాకిస్,మక్కెల వేణు,ఈర్ల అశోక్,నాయుడు శివ, మాతుకురి చంద్ర శేఖర్.. అదేవిధంగా రాచూరుపల్లి నుండి సోడెం ముత్యాలరావు,కుంజా విజయ రావు,సోయం ముత్యాలరావు, కుంజ వెంగల్ రావు,నాగరాజు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు దొడ్డ రమేష్,మల్కారం సర్పంచ్ అభ్యర్థి మెచ్చు లలిత,అంకత ఉమా మహేశ్వరరావు,జలగం వాసు, రూప్ సింగ్,రావుల శ్రీను,బద్దె కృష్ణయ్య(టీడీపీ), రావూరి వీరయ్య, నల్లపు నాగేంద్ర, బాలాజీ,మురళి,మెచ్చు ప్రసాద్,సున్నం సత్యనారాయణ, మడివి బాబు, కొండ్రు నాగేష్, బత్తుల మురళి,నల్లపు మోహన్ రావు,శ్రీను, బద్దె కృష్ణయ్య,పొట్ట వెంకటేష్, మారేష్,మల్లాది వంశీ,కుర్సం మహేష్, తిరువీధుల దన్ రాజ్,తిరువీధుల వంశీ,వీర స్వామి,బాబు రావు, ఆనంద్, గోవింద రావు, బాలకృష్ణ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించకపోతే జైలుకు పోతారు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని,లేనిపక్షంలో జైలుకుపోతారని టూ టౌన్ ఎస్సై డి. ప్రతాప్ తెలిపారు. బుధవారం మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయుటకు మరియు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఎవరైన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా కొత్తగూడెం డీ ఎస్ పీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి.ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతి కొరకు సంబంధిత మండల తహశీల్దార్ కి దరఖాస్తు సమర్పించి, తప్పనిసరిగా అనుమతి పొందవలెను. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. నామినేషన్ల ఉపసంహరణ సమయంలో లేదా ఏకగ్రీవం కోసం ఎవరినైనా బెదిరించిన, ప్రలోభపెట్టిన లేదా ఏదైనా



ఇతర మార్గాల ద్వారా బయపెట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయి.ఈ చర్యలు ఎన్నికల ప్రక్రియ పవిత్రతను కాపాడటానికి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటానికి ఉద్దేశించబడినవి. పోటీ చేయు అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఎన్నికల నియమాలను, చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- **ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో పి వి కాలనీ భద్రాద్రి స్టేడియంలో బుధవారం దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. దివ్యాంగులలో ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా పోటీలు నిర్వహించామని ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ అన్నారు. అంగవైకల్యం అనేది అడ్డంకి కాదని, సంకల్పం ఉన్న చోట అవకాశాలు అంతులేవని.. దివ్యాంగులు తమ ధైర్యం, పట్టుదలతో ప్రతి రంగంలో ఉజ్జ్వల విజయాలు సాధిస్తున్నారన్నారు. అలాంటి వారిని ప్రోత్సహించడం సమాజంగా మన అందరి బాధ్యత' అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అలాగే వారు ప్రసంగిస్తూ.. దివ్యాంగ పిల్లలు ఉద్యోగం, విద్య, క్రీడలలో సమాన గౌరవం పొందాలంటే కుటుంబాలు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేయాలి. సింగరేణి సంస్థ ప్రతి ఏడాది దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా జరుపుతుందన్నారు.కార్యక్రమంలో భాగంగా సంతోష్ నగర్ శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల, బాంబే కాలనీ



ఎక్సలెంట్ స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లల జోష్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అధికారులు దివ్యాంగ పిల్లలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని వారికి మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపారు. కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మదన్ నాయక్ , ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు, సేవ సెక్రటరీ షాకిర బేగం మరియు సేవా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అసభ్యంగా మాట్లాడితే సహించేది లేదు..

- విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు
- కమీషనర్ కు ఫిర్యాదు చేసిన కార్మికులు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

తమ పట్ల కొందరు మున్సిపాలిటీ అధికారులు అసభ్యంగా మాట్లాడుతున్నారని మణుగూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు ఆరోపించారు.తాము తమ పనిచేసుకుంటున్న సమయంలో అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని విధులు బహిష్కరించి మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాదరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు జవాన్ల తీరు బాగో లేదని వివరించారు. అలాగే పని భారం ఎక్కువగా ఉందని..దుస్తులు కూడా ఇవ్వలేదని.. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ.. ముున్ముందు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని.. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 7న శ్యామల గోపాలం ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్నిస్ పోటీలు

**- జిల్లా టెన్నిస్ ట్రెజరర్, ఒలంపిక్ ఉపాధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**

ఈ నెల 7న శ్యామల గోపాలన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి వారి ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియం టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెన్నిస్ ట్రెజరర్, ఒలంపిక్ ఉపాధ్యక్షులు డాక్టర్ యుగేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కన్నడ ఫిలింస్టార్ శివరాజ్ కుమార్ విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఈ పోటీలు పాల్వంచ టెన్నిస్ క్రీడా మైదానంలో పలు జిల్లాల టెన్నిస్ క్రీడాకారులకు మొట్టమొదటిసారిగా ఆతిథ్యం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, విజయవాడ టెన్నిస్ క్రీడాకారులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం టెన్నిస్ అసోసియేషన్ పాల్వంచ అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లల్లో క్రీడా స్ఫూర్తి పెరగాలని విజయపజయాలకు వారి నడవడిక ఉంటుందని తెలిపారు. మొదటిసారి ఏర్పాటు చేసే టెన్నిస్ క్రీడల్లో ఏటీపీ సభ్యులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కోయగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పూనెం

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**



టేకులపల్లి మండలంలోని కోయగూడెం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పూనెం. లవ్ కుమార్ బుధవారం నామినేషన్ వేసినట్లు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తన తండ్రి పూనెం. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని, తండ్రి మరణించిన తర్వాత తను కూడా కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తగా కొనసాగుతున్నానని అన్నారు. కోయగూడెం గ్రామపంచాయతీలో తమకు ప్రజల మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం. సుధీర్, భూక్య. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 7న అశ్వరావుపేటలో టీఎస్.యుటిఎఫ్ కమిటీ సమావేశాలు

**- టీఎస్.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ విస్తృత కమిటీ సమావేశాలు ఈ నెల 7 వ తేదీన అశ్వరావుపేటలోని శ్రీ సాయి రంగ ఫంక్షన్ హాల్ నందు జరుగుతాయని టీఎస్.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పాల్వంచలోని టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విస్తృత సమావేశాలకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి, జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, విశిష్ట అతిథిగా పాల్గొంటారన్నారు. అదేవిధంగా స్థానిక అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశాలలో ప్రభుత్వ పాఠశాలల మునుగడకై చర్చించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులకు న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ విద్యారంగంపై తీర్మానాలు చేయడం, వాటికి పరిష్కారాలు చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్కే.యాకూబ్ పాషా, పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, జి.హరిసింగ్, పాల్వంచ మండల ఆఫీస్ బేరర్లు ఏ.విజయభాస్కర్, ఎం.రాజులు, అంబికా జాదవ్ వెంకన్న, సత్య శ్రీ, సోమ్లా, విటిఆర్ మోహన్ రావు, ఎన్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## స్కౌట్స్ & గైడ్స్ జాతీయ జంబోరీలో ఇల్లందు మార్గదర్శిని విద్యార్థులు

**ఇల్లందు, సూర్య ఆర్ సీ (మేజర్ న్యూస్)-**

నవంబర్ 23 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఘనంగా నిర్వహించబడిన భారత స్కౌట్స్ మరియు గైడ్స్ 19వ జంబోరి కార్యక్రమంలో ఇల్లందు మార్గదర్శిని పాఠశాల నుండి తొమ్మిది మంది స్కౌట్స్ మరియు ఆరుగురు గైడ్స్ తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొన్న వివిధ పాఠశాలలతోపాటు పాల్గొన్నారు. వీరికి పాఠశాల స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ సారథ్యం వహించారు. ఈ జంబోరీలో దాదాపు 250 అంశాలలో వివిధ స్థాయిలలో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్స్ మరియు ట్రోఫీలను గెలుపొందారు. పాఠశాల డైరెక్టర్స్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు మరియు అర్వపల్లి రాధాకృష్ణలు విద్యార్థినీ విద్యార్థులను మరియు స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ ను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఇల్లందు నుండి మొదటిసారి ఈ కార్యక్రమానికి హాజరైన ఘనత వారి పాఠశాలకు చెందుతుందని అన్నారు అదేవిధంగా తమ మీద విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను దాదాపు 15 రోజులు పాటు ఈ కార్యక్రమం కోసం పంపించినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం వంటి విషయాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు.



## ఎమ్మెల్యే కోరం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేసిరికలు

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-**

ఇల్లందు సిపిఐ మండల శాఖ కార్యదర్శి వడ్ల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు వడ్డేపల్లి సురేష్ ఈరోజు ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై అభివృద్ధి బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వడ్ల శ్రీను, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ, డైనమిక్ లీడర్ పూనెం సురేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఎట్టి హరికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పూనెం మధు, ధనసరి రాజు, గూడెల్లి ఉపేందర్, పాడెం సామ్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )**

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఐఇఆర్పి డీజెబుల్ కోఆర్డినేటర్ పుట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వీరన్న హాజరై దివ్యాంగ పిల్లలకు అందిస్తున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా దివ్యాంగ పిల్లలకు రవణా బత్యం కింద ప్రతి సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థికి 10 నెలలకు ఐదు వేలు స్కాలర్షిప్ అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగ పిల్లల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చి వారిని ప్రోత్సహించేలా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఎమ్మార్సీ సిబ్బంది రామయ్య, సునీత, సీసీఓ చైతన్య, సర్వేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**- అశ్వరావుపేట సీఐ నాగరాజు**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని అశ్వరావుపేట సీఐ నాగరాజు సూచించారు. ఈ మేరకు బుధవారం దమ్మపేట మండల పరిధిలో గల గ్రామపంచాయతీలైన నాచారం, పెద్ద గొల్లగూడెం గ్రామాల్లో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నందు పోటీ చేయు వివిధ రకాల పార్టీల అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన నామినేషన్లు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీలో 24మంది అభ్యర్థులు సర్పంచ్ గా నామినేషన్ దరఖాస్తులు, 8 వార్డు సభ్యులకు నామినేషన్లు వేసినట్లు, ప్రశాంతంగా నామినేషన్లు ప్రారంభమైనట్లు, టేకులపల్లి మండల ప్రజాపరిషత్ అధికారి బి .మల్లేశ్వరి బుధవారం తెలిపారు. మండలంలోని కోయగూడెం, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, టేకులపల్లి, రామచంద్రుని పేట, పి కొత్త తండా, బోడు తదితర గ్రామపంచాయతీలో అభ్యర్థులు సర్పంచుగా దరఖాస్తులు చేసినట్లు తెలిపారు.





# ఘనంగా ప్రపంచ "దివ్యాంగుల దినోత్సవం"

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని బాబు క్యాంప్ స్కూల్ భవిత సెంటర్ నందు ప్రపంచ దివ్యాగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జ్ ఎం . రాజేందర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భవితా కేంద్రాన్ని సందర్శించి, భవితా కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సేవలు, పునరావాస కార్యక్రమాలను ఆయన అభినందించారు.జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఈ పిల్లలు చూపుతున్న ప్రతిభ, పట్టుదల, మనోబలం ప్రతి కుటుంబానికీ, సమాజానికీ ప్రేరణ కావాలని సూచించారు.సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు లభించేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా అర్హత గల దివ్యాంగులందరూ యు డి ఐ డి కార్డులను పొందేల సంబంధిత సిబ్బందిచే తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ఆటలు పోటీలు గెలుపొందిన చిన్నారులకు జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, ఏ.నాగరాజ శేఖర్, ఎన్. సతీష్ కుమార్, మండల విద్యాధికారులు మధురవాణి, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, స్పెషల్ ఎడ్యుకేటర్ దుర్గా మాధవి, లిహారిక, భవితా కేంద్ర సిబ్బంది శ్రీరామ్, అరుణ కుమారి, సిద్దయ్య, సంతోష్ కుమార్, ప్రత్యేక శిక్షకులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలం లోని ఎంపీ పీ ఎస్ ఇందిరా నగర్ కాలనీ స్కూల్ నందు బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వారికి కావలసిన సదుపాయాలు సమకూరుస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.భవిత పాఠశాలలో జరుగుతున్నటువంటి అన్ని కార్యక్రమాల్లో తల్లిదండ్రులు ఉత్సాహంతో పాల్గొనాలని సూచించారు. ఇందిరానగర్ కాలనీ హెచ్ఎం తిరుపతమ్మ మాట్లాడుతూ తమ పాఠశాల లో స్పెషల్ చిల్డ్రన్స్ ఎంతో అభివృద్ధి చెందారని , వీరిని అభివృద్ధి చెందించుటకు మా పాఠశాల ఎంతగానో ప్రయత్నం చేయుచున్నదని అందుకు ఉదాహరణగా కొంతమంది విద్యార్థులను డిస్ప్లే చేయడం జరిగినది. చాతకొండ స్కూల్ హెచ్ఎం మన్సూర్ మాట్లాడుతూ వికలాంగత శరీరానికి కానీ మనసుకు కాదని మనము ఏది తలచుకుంటే అది చేయగలమని అందుకు ఉదాహరణ నేనే అని చెప్పడం జరిగినది , మరియు స్పెషల్ ఎడ్యుకేటర్ సుమన్ మాట్లాడుతూ స్పీచ్ తెరపి, ఫిజియోథెరపీ వలన ఉపయోగాలను వివరిస్తూ భవిత సెంటర్ లో జరుగుతున్నటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగినది, ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని , మురళి, జానకి, స్వప్న మరియు దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు బహుమతులు అందజేసి, విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులను, ఆయాలను ఘనంగా సన్మానించడం జరిగిందని బుధవారం తెలిపారు. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి .అజ్మీర జగన్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులను ప్రతి ఒక్కరు ఆదరించి, వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని, వారికి తోడ్పాటు ఇచ్చి వారికి సమాజంలో, సమాన గౌరవంతో ముందుకు తీసుకెళ్లే విధంగా సహకరించాలని సూచించారు. విద్యాశాఖ పరంగా విభిన్న ప్రతిభావంతులు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి అసంతృప్తికి లోను కాకుండా ,ప్రత్యేక అవసరాల పిల్లల ను పట్టుదలతో మానసిక స్థైర్యంతో పెంచి, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు. టేకులపల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కంగల వెంకయ్య అధ్యక్షతన, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం





సౌజన్యంతో వివిధ ఆటల పోటీల్లో విజేతలైన విభిన్న ప్రతిభావంతులకు, ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను, ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవ చేసే ఆయాలను ఘనంగా సన్మానించారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా అధ్యక్షుడు పి. రామకృష్ణారావు, కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కే. కళ్యాణి, ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ లోగాని జ్యోతిరాణి, ప్రతినిధులు చుంచు అంజమ్మ, సీహెచ్. శ్రీనివాసరావు, టీచర్లు రవీందర్ బాబు, నీరజాషారోన్, టేకులపల్లి ప్రభుత్వ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం. శ్రీనివాసరావు, కోయగూడెం ఆశ్రమ హైస్కూల్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. కిషోర్ సింగ్,పి ఆర్ టి యు టేకులపల్లి మండల అధ్యక్షుడు మోతిలాల్, బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఉమా, ఫిజియోథెరపిస్ట్ శ్రీదేవి, టీచర్లు నరేష్, వాలమ్మ, కమల, రంజితాదేవి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మా , కేర్ టేకర్ లు జే. పద్మ, సునీత, బీబీ, కాంతి,లక్ష్మి పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
టేకులపల్లి మండలంలోని నామినేషన్ కేంద్రాలను ఇల్లందు డి.ఎస్.పి. ఎన్ చంద్రబాను బుధవారం పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, నామినేషన్లు వేసి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మండల ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ. బత్తుల. సత్యనారాయణ, టేకులపల్లి, బోడు ఎస్ ఐ లు ఏ. రాజేందర్, శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని బుధవారం కొత్తగూడెం ఏరియా మరియు కార్పొరేట్ సంయుక్తముగా దివ్యాంగులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గౌరవ అతిధిగా కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి.మధుర వాణి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో భాగముగా కొత్తగూడెం మరియు కార్పొరేట్ ఏరియాలు సంయుక్తముగా ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ఈ వేడుకలకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కేటాయిస్తున్నది అని తెలిపారు. "సురక్షితమైన సమగ్రమైన సమాజం లో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం" అనే నినాధం తో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నాం అని, వారి హక్కుల గురించి మరియు సమాజం లో వారిని కూడా భాగస్వామ్యం చేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అసిస్టెంట్ అసిస్టెంట్బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజీఎం(పర్సనల్) జివి మోహన్ రావు, డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, డివై. పిఎం లు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ & డంబ్ ప్రిన్సిపల్ డా|| క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కొ–ఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.






### ఎన్నికల శిక్షణా కేంద్రాలను పరిశీలించిన

## సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచనలు జారీ చేశారు.ముందుగా ఆయన ఆర్వోలు ఏ ఆర్ ఓ ల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పరిశీలనలో భాగంగా పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, శిక్షకులు ఇస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి అందజేస్తున్న నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల రోజున చేపట్టాల్సిన వివిధ విధులపై శిక్షణ నాణ్యతను సమీక్షించారు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, “గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి. ప్రతి ఆర్వో , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలి అని అన్నారు. శిక్షణా దశలోనే అన్ని విధానాలు పూర్తిగా అవగాహన చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి” అని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని సూచనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.తదుపరి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ అలాగే సుజాత్నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, సిబ్బంది హాజరు, క్యూలైన్ వ్యవస్థ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు.ఈ పర్సనల్ లో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ను ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతులు, రికార్డులు, హాస్టల్ నిర్వహణ, భోజన సదుపాయాలు, క్రీడా శిక్షణ వంటి కీలక అంశాలను సమగ్రంగా పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పాఠ్యాంశాలు పూర్తయ్యాయా?, భోజనం మెనూ ప్రకారం అందుతుందా?, క్రీడా అభ్యాసం ఎలా ఉంది? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల రిజిస్టర్లు, నిర్వహణ పత్రాలు పరిశీలించి హెచ్ఎంకు అవసరమైన సూచనలు చేశారు. తర్వాత క్రీడా మైదానాన్ని సందర్శించిన ఆయన విలువిద్య, ఆట సామగ్రిని పరిశీలించారు. ఈ ఏడాది ఎన్ని జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు?జాతీయ పతకాలు ఎందుకు సాధించడం లేదు?అని కోచ్లను ప్రశ్నిస్తూ, ఈసారి తప్పకుండా జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. విలువిద్య కోచ్ లేరని తెలపడంతో, వెంటనే కొత్త కోచ్ను నియమించడానికి లేదా నైపుణ్యం గల వ్యాయామ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్పై పంపేందుకు ఎటిడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు.క్రీడలకు కావాల్సిన కొత్త సామగ్రి కోసం ప్రతిపాదనలు పంపితే, వాటిని పరిశీలించి నెలలోపే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో మార్పులు చేయాలని, ట్రెక్కింగ్ రోప్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు.హాస్టల్ నిర్వహణ, పాఠశాల మైదానం పరిశీలించిన సర్వేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ, పాఠశాల సంబంధిత సమస్యలను లిఖిత పూర్వకంగా పంపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎటిడీవో చంద్రమోహన్, హెచ్ఎం యన్. చందు, వార్డెన్, క్రీడా కోచ్ లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

